నవతెలంగాణ

మహబూబ్‌నగర్

మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

జ్యోతిఅంబదాస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీమెంట్



నవతెలంగాణ -నవాబ్ పేట ..

మాజీ ఎంపీటీసీ జ్యోతి అంబదాస్ నాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాంసింగ్ తాండాలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి క్రీడాకారులకు అవసరం అయ్యే క్రీడా సామాగ్రిని అందజేసి టోర్నీ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాండాలలో క్రీడా కారులకు వెలికి తీయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.యువత ఏం రంగంలో రాణించాలంటే యువతదే కీలకమైన పాత్ర అని అన్నారు. కార్యక్రమంలో తాండా వాసులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీనకళలకు పెరిగిన ఆదరణ



నవతెలంగాణ జడ్చర్ల

ప్రాచీనకళలకు పెరిగిన ఆదరణ ఆదివారం రాత్రి జడ్చర్ల. మండలపరిధి లోని బూర్గుపల్లి గ్రామం లో శ్రీకృష్ణ కళామండలి అధ్యక్షులు గోరంట్ల మల్లేష్, పంతులు రఘు రాములు నేతృత్వంలో చిరుతల శ్రీ కనకతార నాటక ప్రదర్శన చేశారు. నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని తిలకించిన అనంతరం బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల దై నందిన జీవితంలో, టెలివిజన్, చరవాణిలు ముఖ్య భాగమయ్యాయని, టెక్నాలజీ పరంగా ఎంత అభివృద్ధి చెందినా గ్రామీణ ప్రాంతాలలో ప్రాచీన కళలను ప్రోత్సహించడంలో ప్రజలలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పరిసర గ్రామాలలో ఎక్కడ వీధి నాటకాన్ని ప్రదర్శించినా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి నాటకాని తిలకిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంత అభివృద్ధి చెందిన ప్రజలకు మనశ్శాంతి నివ్వడంలో, వినోదాన్ని అందించడంలో ప్రాచీన కళలకు సాటి రావని దానికి నిదర్శనం శ్రీ చిరుతల కనకతార నాటకాన్ని తిలకించడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలు రావడమేనని అన్నారు.ప్రాచీన కలలలో,సంస్కృతి సంప్రదాయాలతో పాటు, మానవుని వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహద పడే అంశాలు ఎన్నో ఉన్నాయని తరాలు మారినా సంస్కృతి సంప్రదాయాలను ఆచరించడంలో,కళలను ప్రోత్సహించడంలో గ్రామీణ ప్రజలు ఎప్పుడూ ముందుంటారని ప్రాచీన కళ లను భావితరాలకు అందించడానికి శ్రీకృష్ణ కళా మండల సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని , రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ కళాకారులను ప్రోత్సహిస్తే కళ లు కనుమరుగు కాకుండా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రధారులు గోరంట్ల మల్లేష్, పంతులు రఘురాములు, చర్లపల్లి నాగయ్యగౌడుగు శంకరయ్య, మేడిపురి నరసింహులు, గోరంట్ల రామకొండ,రామస్వామి, భరత్,లక్ష్మయ్య, దుర్మయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు

యువత క్రీడల పై దృష్టి సారించాలి: దేవుజా నాయక్



నవ తెలంగాణ - మహమ్మదాబాద్

యువత చదువుతోపాటు క్రీడల పై దృష్టి సారించాలని శ్రీ శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయ ధర్మకర్త, వికారాబాద్ జిల్లా తెలంగాణ గిరిజన ఎంప్లాయిస్ ఉపాధ్యక్షుడు దేవుజా నాయక్ అన్నారు. ఆదివారం మండలం లోని చౌదర్పల్లి పెద్ద తండాలో నేషనల్ వాలీబాల్ ప్లేయర్ రాకేష్ ఆధ్వర్యంలో జరిగే క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు.గెలుపే లక్ష్యంగా కష్టపడి ఆడినప్పుడే గెలుపు సాధ్యమవుతుంది అని అన్నారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి దాతగా మాజీ సర్పంచ్ శ్రీదేవి శ్రీహరి,రెండవ బహుమతి దాతగా రాకేష్, మోహన్ అందిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో లోక్య నాయక్,మాజీ ఎంపిటిసి నిల్య నాయక్,లౌక్య వాల్య,తాఖ్యానాయక్, పూజారి భాష,మోహన్, సంతోష్,రాకేష్,బొజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా

నాలుగు సంక్షేమ పథకాలు : ఎంపీడీవో



నవతెలంగాణ- నవాబ్ పేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అయిన రైతు బంధు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్ల రేషన్ కార్డుల సంబంధించిన పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాల ఇచ్చిందన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరిశీలన చేసి 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ పంచాయతీలలో సంబంధి ంచిన అధికారులు ప్రత్యేక అధికారులు ఇంచార్జి అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు సమావేశాలు ఏర్పాటు చేసి పరిశీలించి సరైన లబ్ధి దారులకు న్యాయం జరిగే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు.ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయండి అని ఎంపీడీవో జయరాం నాయక్ సూచించారు.25వ తేదీ పరిశీలించిన డేటా ఆన్లైన్లో నమోదు చేయాలని పై అధికారుల ఆదేశాల మేరకు పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు.ఈ పథకాలను గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అధికారులుగా తహశీల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీవో జయరాం నాయక్ఎంపీఓ భద్రు నాయక్ వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ఉన్నారు అని అన్నారు.కమిటీ సభ్యులుగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ఏపీఓ,ఏపీఎం, క్షేత్రస్థాయి అధికారులు ఈ సీ అంగన్వాడీ టీచర్లు కమిటీ సభ్యులుగా ఉంటారు అని తెలిపారు.మండల ప్రజలు లబ్ధి దారులు అధికారులకు సహకరించాలని సూచించారు.

పతంగి ఎగరేస్తుండగా

విద్యుత్ షాక్ తగిలి విద్యార్థి మృతి

నవతెలంగాణ మహమ్మదాబాద్

పతంగి ఎగరేస్తు విద్యుత్ షాక్ తగిలి విద్యార్థి మృతి చెందిన ఘటన మండలంలోని కంచింపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆనం మనోజ్ కుమార్, లక్కీ అనే విద్యార్థులు సోమవారం ఇంటిపై ఎక్కి పతంగి ఎగరవేస్తుండగా విద్యుత్ వైర్లపై పడింది. పక్కనే ఉన్న ఇనుప కడ్డీతో పతంగిని తీయడానికి ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగలడంతో విద్యార్థులు అక్కడే స్పృహ తప్పిపడిపోవడంతో చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పరిశీలించగా మనోజ్ కుమార్ మృతి చెందినట్లు తెలిపారు.లక్కీ అనే విద్యార్థి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేడే వాడ్యాల్లో ముగ్గుల పోటీలు



నవ తెలంగాణ- మిడ్జిల్

మండలంలోని వాడ్యాల్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం ఐద్వ జిల్లా కార్యదర్శి, గ్రామ మాజీ సర్పంచ్ అరుణ జ్ఞాపకర్తకంగా ఐద్వా, రైతు సంఘం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రచ్చకట్ట దగ్గర ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ జూనియర్స్ అండ్ సీనియర్స్ కు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం నాయకులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములుతెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తామని వారు తెలిపారు. గ్రామ మహిళలు,విద్యా ర్థినీ విద్యార్థినీలు పాల్గొని ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు అదేరోజు బహుమతులను అందజేస్తామని తెలిపారు.

భోగబాగ్యాల పండగ 'సంక్రాంతి'

- పట్టణాల నుండి పల్లెలకు పరుగులు
- కిక్కిరిసిపోతున్న బస్సులు...
- అడ్డగోలుగా ప్రయివేటు వాహనాల దోపిడి
- పకృతితో విడదీయరాని బందం ఈ పండగది
- ప్రభుత్వ పథకాల కోసం ఎదురుచూపులు
- ఖరీఫ్ చివర రబీ ప్రారంభంలో ఆనందంలో గ్రామాలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉపాధి కోసం పట్టణాలకు పోయిన జనం పల్లెబాట పట్టారు. ఆర్టీసీ బస్సులు ప్రయాణికుల చేత కిక్కిరిపోయాయి. రైల్వే స్టేషన్లు జాతీయ రహదారులు సైతం వాహనాల రద్దీ పెరిగింది. సొంతూరికి అంటేనే పెద్ద పండగ ఇక సంక్రాంతి పండగ.అంతేకాదు ఈ నెల 17 వరకు పాఠశాలలకు సెలవులు ప్రభుత్వం ప్రకటించింది.. ఇక గ్రామాలల్లో సందడితో ప్రజలు ఆటలు పాటలతో





ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు, ఆముగ్గుల్లో పంట పొలాల్లో లభించే రేగుపండ్లు,నవదాన్యాలు,గరికను అలంకరిస్తారు.పొద్దున్నే... గంగిరెద్దులు వచ్చి ఇంటి ముందు సంక్రాంతి పాటలతో దర్శన మిస్తాయి. బోగభాగ్యాలు సుఖసంతోషాలతో జరపుకునే సంక్రాంతి పండగ పకృతితో వీడదీయరానిది. ఖరీఫ్ ముగిసి ధాన్యం ఇంటికి చేరుకునే దశలో రబీ పనులు మొదలు పెట్టే క్రమంలో సంక్రాంతి వస్తోంది. పండగ కోసం 15 రోజుల ముందు నుండే వలస పోయిన ప్రజలు పట్టణాల నుంచి పల్లెలకు బారులు తీరారు.బస్సులు కిక్కిరిసిపోతుండటంతో ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. అదే అదునుగా చూసి ప్రయివేటు వాహన దారులు అడ్డగోలుగా చార్జీలు మోపి ప్రజలను నిలువునా ముంచుతున్నారు. సంక్రాంతి నుంచి అమలు చేస్తామన్న రేషన్‌కార్డులు, రైతుబరోసా వంటి పథకాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

జరుపకుంటారు. వ్యవసాయం, రైతులకు ఈ పండగ ప్రత్యేకమైనదిగా చెప్పవచ్చు. పంట దిగుబడులను గౌరవిస్తూ... ఈపండగను నవధాన్యాలను ఇంటిముందు పెట్టి అలంకరిస్తారు.

పిల్లల పతంగుల ఎగురవేత : జిల్లాల్లో పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా పతంగీలను ఎగుర వేస్తారు. ఆకాశానికి దూసుక పోయే పతంగి ఆటలతో పిల్లల కేరింతలు చూడముచ్చటగా ఉంటాయి. ఆకాశంలోకి దూసుకపోయే పతంగీలు మరింత పైకి పంపడానికి దారం వదలుతారు.

నువ్వుల రొట్టెలు : సంక్రాంతి పండగ సందర్భంగా నువ్వుల రొట్టెలు చేస్తారు. జొన్న రొట్టెలపై నువ్వులను చల్లి తయారు చేస్తారు. ఈ రొట్టెలపై చిక్కుడు, గోకరి, ఆలుగడ్డ వంటి కూరలను పెట్టుకొని ఆరగిస్తారు. ఈవంటలను ప్రతి ఇంట్లో రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తారు.

గంగిరెద్దులు : పండగకు మూడు రోజుల ముందు నుండే గంగిరెద్దులతో బాలసంత వాళ్లు ఇండ్ల అన్నీ తిరుతారు. ముఖ్యంగా గంగిరెద్దు వచ్చి ఇంటి ముందు పండగ ప్రత్యేకతను తెలియ జేసే పాటలను పాడుతారు.

ఊరి దేవతలకు పూజలు : గ్రామాలల్లో ప్రధానంగా ఊరి దేవతలకు పూజలు నిర్వహిస్తారు. ఎల్లమ్మ మశమ్మ,ఈదమ్మ దేవతలకు బండ్లను తీస్తారు.ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లను ఊరేగింపు చేస్తారు

ప్రభుత్వ పథకాలపై ఆశలు : తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలవైపు గ్రామాల ప్రజలు ఆశలు పెంచుకున్నారు. రేషన్ కార్డులు, రుణమాఫీతో పాటు రైతు బరోసా వస్తుందని అనుకున్నారు. అయితే సంక్రాంతి నుంచి గాకుండా 26 జనవరి నుంచి పంపిణీ చేస్తామని చెప్పడంతో రైతులు నిరాశా చెందుతున్నారు. నాయకులు మాత్రం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేశామని చెబుతుంటే పథకాలు అందని వారు తెలంగాణ ప్రభుత్వ వ్యవహారం పట్ల పెదవి విరుస్తున్నారు.

పోటీ తత్వం ఉంటేనే విజయం సాధ్యం

- మానసిక ఉల్లాసానికి ప్రతీక 'క్రీడలు '
- మనసుపెట్టి చదివితే మనం ఎదగవచ్చు
- బడుగులకు అండదండా ఎర్రజెండ : బెక్కెం జనార్థన్, బాలకిష్టయ్య గౌడ్ ట్రస్టు చైర్మెన్ ఆర్. రాంరెడ్డి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మానసిక ఉల్లాసానికి క్రీడలు ప్రతీకలు. మనసు పెట్టి చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతాం,బడుగులకు ఎర్రజెండా అండదండగా ఉంటుందని ప్రముఖ న్యాయవాధి బెక్కెం జనార్థన్, ట్రస్టు చైర్మెన్ ఆర్. రాంరెడ్డి అన్నారు. ఆది, సోమవారంలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని బాబు జగ్జీవన్‌రాం నగర్‌లో పి.బాలకిష్టయ్య గౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదలకు అండ దండగా నిలిచేదే కమ్యూనిజం అందుకే సామాజిక న్యాయం కోసం మనమంతా ఎర్రజెండాను ఎత్తిపట్టాలని వారు పిలుపు నిచ్చారు.కోట్లాది మంది దారిద్రంలో మొగ్గుతుంటే కొద్ది మంది చేతిలో ఈ దేశ సంపద పరిమితం అయ్యిందన్నారు. చైనా,క్యూబా,వెనుజులా దేశాలలో ఆర్థిక అసమానతలు పోయి స్వేచ్ఛగా బతుకుతున్నారని గుర్తు చేశారు. ఈ దేశంలో సమానత్వ ఏర్పాటు కోసం ఉన్నత చదువులు చదివి వలంటీరుగ్గా కూడా ప్రజా ఉద్యమాలలో ఉన్నారని వారన్నారు. భారత రాజ్యాంగం నిర్మాత బీఆర్ అంబేద్కర్ నిరుపేద కుటుంబం నుండే వచ్చారని గుర్తుచేశారు.





ప్రతి ఏటా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి
వర్గ సభ్యులు కిల్లె గోపాల్

ట్రస్టు ఆధ్వర్యంలో సంక్రాంతి మేడే సుందరయ్య వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా కుట్టుమిషన్లు, విద్యార్థులకు ఉచిత ట్యూషన్లు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. ఈ సామాజిక సేవా కార్యక్రమానికి అందరూ సహకరించాలి.

సంక్రాంతి మన ప్రాంతలో ఓ ప్రత్యేక స్థానం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు

మనం జరుపుకునే సంక్రాంతి మన ప్రాంతలో ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు. అందుకే సంక్రాంతి రోజు బాలకిష్టయ్య గౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం మంచి సాంప్రదా య మన్నారు. మంచి సామాజాన్ని నిర్మించాల్సిన పాల కులు మద్యం వంటి మత్తుకు బానిసలుగా మార్చు తున్నా రని ఆరోపించారు.ఆటలు, పాటలు, పోటీ తత్వం అనేది విద్యార్థిలో దాగి ఉన్న సృజ నాత్మ కత ను వెలికి తీస్తుందన్నారు.కార్పోరేటు విద్యా సంస్థ లో ఆటలు, పాటలు లేని చదువు చెబుతూ... వీరిని మార్కులకే పరిమితం చేస్తున్నారని ఆరోపించారు.

కార్యక్రమలో ఐద్వా జిల్లా కార్యదర్శి వి. పద్మ, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు ప్రమోద్,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చంద్రకాంత్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ సీఐటీయు పట్టణ కన్వీనర్ రాజ్‌కుమార్, నవతెలంగాణ డెస్క్ ఇంచార్జీ బుర్రి భాస్కర్ డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భానుప్రసాద్ ,భారత్ తధితరులు పాల్గొన్నారు.

వంట సరుకుల పంపిణీ



నవతెలంగాణ- నవాబ్‌పేట

సంక్రాంతి కానుకగా జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు వంట సరుకుల పంపిణీ చేసామని జేకే ట్రస్ట్ చైర్మన్‌లు నర్సింహచారి, సుధాకర్ చారి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేదింటి కుటుంబానికి కిరాణా సరుకులు పంపిణీ చేసామన్నారు. అక్కడ వచ్చిన ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేసి సరుకుల పంపిణీ చేశామన్నారు.దీంతో పాటు క్రికెట్ టోర్నమెంట్ మూడవ రోజు కొనసాగుతున్నదన్నారు. రేపటి వరకు ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేయనున్నామని తెలిపారు.నేడు రేపు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగు తుందని వారికి కూడా మొదటి రెండవ మూడవ బహుమతులు ప్రదానం చేయను న్నామని తెలిపారు. కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్ లు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు అన్నదానం

నవతెలంగాణ -మిడ్జిల్



మండలంలో వాడ్యాల్ గ్రామంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. క్రీడాకారులకు బొర్రా భాస్కర్ జ్ఞాపకార్థకంగా సోమవారం క్రికెట్ క్రీడా కారులకు అన్నదాన కార్యక్రమం కుటుంబ సభ్యులు, బొర్రా బాల్ రాజు,బొర్రా రవి కుమార్ అన్నదానం చేశారు. కార్యక్రమంలోనామిని శంకర్, సాదిక్, పాండు రంగారావు, ప్రమోద్ గౌడ్, మధు, చంద్రయ్య గౌడ్, బెల్లె భీమయ్య, రషీద్, రమేష్, వంశి, పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో సంక్రాంతి నిండాలి

- భోగ బాగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలి
- బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపాలి
- రాజకీయ , ప్రజాసంఘాల నాయకులు

ప్రతి ఏటా సంక్రాంతి వస్తోంది. కాని పండగ ప్రజలు మరిచి పోలేని మార్పులు మాత్రం తీసుక రావడం లేదు.ఈ ఏడాది పాలమూరు జిల్లాలో బోగ బాగ్యాలు సుఖ సంతోషాలను సంక్రాంతి పండగ సందర్బంగా తీసుక రావాలని బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపాలి. సామాజిక న్యాయం ఆర్థిక స్వావలంబన చేకూరాలని మనుస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. రాజకీయ నాయకులు. సామాజిక న్యాయం చేకూరాలని కులమతాల కతీతంగా రాజ్యాంగ ఫలాలు అందాలని కోరుకుంటున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వెలుగులు విరజిమ్మని సంక్రాంతి పండగ



సంక్రాంతి పండగ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. ముఖ్యంగా పండగలు వస్తు న్నాయి పోతున్నాయి. కాని పేదల బతుకుల్లో మార్పులు రావడం లేదు. చిరుద్యోగులకు వేతనాలు పెరగడం లేదు. ఆశా, అంగన్‌వాడీ, గ్రామపంచాయితీ సిబ్బందికి వేతనాలు పెరగ డం లేదు.

పుట్టా ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వనపర్తి

సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలి



బోగి మకర సంక్రాంతి పండగ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. ఈ పండగ నుండి బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపాలి.పని చేసే ప్రభుత్వానికి ప్రజా దీవెన కావాలి.ఈ సంక్రాంతి నుంచి ప్రజలు ఆర్థిక,సామాజిక, రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నాను.

యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే మహబూబ్‌నగర్

మహిళల్లో వెలుగులు నిండాలి



తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా అండదండలు ఉంటుంది.వారు రాజకీయాలో రాణించాలి. ముఖ్యంగా మహి ళలు అన్ని రంగాలలో ఎదగాలి. స్వతంత్ర్యంగా స్వేచ్ఛ గా జీవించాలి. అప్పుడే వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు. మహిళల్లో వెలుగులు నిండాలి.


రోహిణీ గోవర్ధన్‌రెడ్డి మాజీ జడ్పీటీసీ, తాడూరు, నాగర్‌కర్నూల్ జిల్లా

స్వేచ్ఛా వాయువులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



సంక్రాంతి పండగ సందర్భంగా ఈ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు.ప్రభుత్వం పథకాల అమలులో వేగం పెంచడం లేదు.ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేయాలి.ముఖ్యంగా చిరుద్యోగులు, కార్మికుల పట్ల బరోసా కల్గించేలా నిర్ణయాలు ఉండాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలి. సంక్రాంతి నుండి వారి జీవితాల్లో వెలుగులు నింపేవిదంగా చర్యలు తీసుకోవాలి.

జీ. వెంకట్‌రాంరెడ్డి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నారాయణ పేట,



ప్రజలలో వెలుగులు నిండాలి



మకర సంక్రాంతి పండగ సందర్భంగా ఈ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. ఈ ఏడాది ఈ జిల్లా ప్రజల్లో వెలుగులు నిండాలి.ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను అర్హులైనా ప్రతి ఒకరికీ అందాలి. దేశంలోనే ఏ రాష్ట్రం అందించని పథకాలైనా రుణమాఫి, రూ. 500లకే వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అందిస్తున్నాం.10 ఏళ్లలో చేయని రుణమాఫిని 10 నెలల కాలంలో చేసి చూపాం. మా చిత్తశుద్ధిని శంకించకుండా ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలి.

కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కల్వకుర్తి.

తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. ముఖ్యంగా ఈ పండగ నుంచి ప్రతి పేదోడి బతుకు మారాలి. వెలుగులు నిండాలని మనుస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బోగి,మకర, సంక్రాంతి సందర్భంగా ప్రతి రైతుకు బరోసా కల్లేగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరుకుంటున్నాను.

జక్క రఘునందన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు

నేటి గ్రామస్థాయి
క్రీడలను జయప్రదం చేయండి
• ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి

నవతెలంగాణ - మదనపురం

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ అధ్వర్యంలో అజ్జకొల్లు గ్రామంలో మంగళవారం గ్రామీణ స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలను వాటర్ ట్యాంక్ దగ్గర అనంత రాములు, అరుణ్ స్మారకార్థకంగా, సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.ఆసక్తి గలవారు క్రీడలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బాధిత కుటుంబానికి మేఘన అభయహస్తం



నవతెలంగాణ -పెబ్బేరు

మండలంలోని తోమాలపల్లి గ్రామానికి చెందిన చాంద్ పాషా తల్లి అనారోగ్యంతో చనిపోయింది. ఆమె దహన సంస్కారాల నిమిత్తం మాలపల్లి కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా మేఘరెడ్డి ఆదేశాల మేరకు.. మేఘన అభయ హస్తం కింద రూ.5000లు బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,గ్రామ అధ్యక్షులు రంగన్న యాదవ్ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామన్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్,చంటి, బోయ రాముడు, జీకే రాముడు,సంఘం అధ్యక్షులు ఉమేష్ గౌడ్, గ్రామ యువజన అధ్యక్షులు జి.శివ కుమార్, జీకే అశోక్, మాజీ వార్డ్ మెంబర్ విష్ణు, లైన్ మెన్ అశోక్, టీ. గోవర్ధన్ యాదవ్, జీకే ఉదయ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

తీరిన బీటీరోడ్డు సమస్య



నవ తెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామం నుంచి జమ్మాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు లేకపోవడంతో ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ విషయంపై రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి కల్వరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, రమేష్ మాజీ వార్డ్ నెంబర్ గౌడ్ తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించారు. సంబంధిత కాంట్రాక్టర్ గడువులోగా బీటీరోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం రోడ్డును పరిశీలించి నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అఖిల్, దిలీప్ కుమార్ రెడ్డి ,స్వాములు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు వీపనగండ్లలో క్రీడా పోటీలు

నవతెలంగాణ - వీపనగండ్ల

సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రోజుస్లో బైక్, మహిళలకు ముగ్గుల పోటీలు బాల బాలికలకు తాడాట , కుర్చీ లాట, చెంచా గోలి ఆటలను మత్స్య కార్మిక కమిటీ హాల్ వద్ద రోడ్డుపై నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు జక్కుల ఆశన్న 9704934431 ఫోన్ నెంబర్‌ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. స్లో బైక్ రేసులో పాల్గొనే పోటీదారులు వంద రూపాయలు ఎంట్రీ ఫీజు ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని, స్లో బైక్ రేస్ విజేతలకు మొదటి బహుమతి తులం నర వెండి, రెండో బహుమతి తులం వెండి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్ఐకి అభినంధనలు



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండలంలోని మస్తీపురం గ్రామంలో సోమవారం పోలీసు ఉన్నత అధికారి రమేష్ రెడ్డి స్థానిక అమరచింత ఎస్ఐ సురేష్‌ను, ఇటీవల అమరచింత మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ దోపిడీకి ప్రయత్నించిన వారిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించినందుకు ఆయనను అభినందిస్తూ సన్మానించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ సురేష్ లాంటి అధికారులు శాఖలు ఉన్నత సేవలు చేయడం అభినందనీయమని అన్నారు. సన్మాన గ్రహీత సురేష్ రమేష్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరచింత పోలీస్ స్టేషన్ సిబ్బంది, మస్తీపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు పోసిరి విష్ణు, ఎస్సీ సెల్ నాయకులు జి.ప్రకాశం, కబడ్డీ కోచ్ జిలాని, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

16న నవోదయ మాదిరి పరీక్ష

నవతెలంగాణ- ఆత్మకూరు

ఈ నెల16న ఆత్మకూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ వద్ద నవోదయ ఉచిత మాదిరి పరీక్ష నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ మీర్జా అన్వర్ బేగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, ఆరో తరగతి లో చేరుటకు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం ప్రవేశ పరీక్ష 18న నిర్వహించనున్నదని, అందుకుగాను విద్యార్థులకు సన్నద్ధం చేయుటకు మాదిరి ఓఎంఆర్ పద్ధతిలో ఉచిత మాదిరి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాదిరి పరీక్ష ఈ నెల 16 గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 944159177 ను సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2

వనపర్తి

మంగళవారం | జనవరి 14. 2025 | www.navatelangana.com

ప్రజలు,ప్రభుత్వానికి వారధి 'నవతెలంగాణ' : సీఐ

నవతెలంగాణ - ఆత్మకూరు



నవతెలంగాణ 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆత్మకూరు పట్టణంలో సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవ తెలంగాణ పనిచేస్తున్నదని పేర్కొన్నారు. నిజాన్ని నిర్భయంగా వాస్తవాలను వెలుగులోకి తీస్తున్న దినపత్రిక నవ తెలంగాణ అని అన్నారు. ఇలాగే నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్, ఏఎస్ఐ రోషయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఊరూర సంక్రాంతి పండుగ

• నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
• ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆశిస్తూ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి, భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో 20వ వార్డులో ఐద్వా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే మేగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మొదటి బహుమతి శిరీష , రెండవ బహుమతి, శ్రావణి మూడో బహుమతి , మన్నెమ్మ మిగతా 37 మంది మహిళలకు వనపర్తి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ఆరుగ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్య బీమా, 2 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, రూ.500 గ్యాస్ సిలిండర్ ,రెండు లక్షల రుణమాఫీ, చేసిందని, ఈ నెల 26న రైతు భరోసా కూడా ఇవ్వడం





జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చెప్పిన ఆరు గ్యారెంటీలలో ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు.

త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 6 గ్యారంటీలను నెరవేరుస్తూ రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ ,మున్సిపల్ కౌన్సిలర్స్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, సుమిత్ర యాదగిరి, విభూది నారాయణ, జయసుధ, మధు గౌడ్, వినోద్ గౌడ్, తిరుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓ బి సి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఈరపోగు శ్రీనివాసులు, గంధం సంగాకార, ఇరపోగు అంజి, అస్లాం, ఫజల్ ఉన్నారు.



మదనాపురం : మండలంలో సోమవారం భోగి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇండ్ల ముందు వాకిళ్ళల్లో రంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. చిన్నారులు,పెద్దలు బోగి మంటలు పెట్టి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఊరు, వాడలు సందడిగా మారి వైభవంగా జరిపిన ప్రజలకు పలువురు నాయకులు భోగి శుభాకాంక్షలు తెలిపారు.

వనపర్తి రూరల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని వెంగళరావు కాలనీ బిజయ్యయ్య కాలనీ, జంగిడి పురంలో సోమవారం ఘనంగా భోగిమంటలు వేసుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సంక్రాంతి పండుగకు మొదటగా వెంగళరావు కాలనీలో మురళీకృష్ణ ఆధ్వర్యంలో భోగిమంటలను వేశారు. కాలనీలోని పెద్దలు అందరూ ఒకరికి ఒకరూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జంగిడి పురంలో అఖిలపక్ష ఐక్యవేదిక తరఫున భోగిమంటలు వేసి అధ్యక్షుడు సతీష్ యాదవ్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి రోజు ఈ మంటలతో అందరి ఆయురారోగ్యాలు పెంచుతూ భగవంతుడు అందరిని సమానంగా చూడాలని ఆ భగవంతు వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైదంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే





నవతెలంగాణ - వనపర్తిరూరల్

విద్య, వైదంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పద్మభూషణ్ డాక్టర్ ప్రసాద్ రావు సారథ్యంలో జన విజ్ఞాన వేదిక సంస్థ ఏర్పాటు చేసిన వైద్య అవగాహన సదస్సుకు వనపర్తి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ,వైద్యం ,ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిందని, రాష్ట్రస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ప్రభుత్వపరంగా అందించే వైద్యం మెరుగ్గా అందిం చేందుకు తగ్గిన చర్యలు చేపట్టిందని అన్నారు. పల్లెలలో ప్రభుత్వ వైద్యం పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. నియోజకవర్గం పరిధిలో వైద్య సేవలను బలేపేతానికి కావలసిన మౌలిక సదుపా యాలన్నీ ఏర్పాటు చేశామని, జిల్లా కేంద్రానికి 502 బెడ్ల నూతన ఆసుపత్రి మంజూరు అవుతుందని ఆయన అన్నారు. జన విజ్ఞాన వేదిక చేపట్టే కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ముందుగా ఎమ్మెల్యే పద్మ భూషణ్ అవార్డు గ్రహీత ప్రసాద్ రావుని పూలమాల, శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి, జన విజ్ఞాన వేదిక సమన్వయకర్త నరేందర్, నారాయణ, జితేందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడి మహోత్సవంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఖిల్లా గణపురం మండలం కేంద్రంలోని అంజనేయస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన అంజనేయ స్వామి మాల ధారణ చేసిన స్వాముల ఇరుముడి కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మేగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వాములతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మికతను పెంపొందించే ఇలాంటి మాలధారణ కార్యక్రమాలు మనలో ఐక్యతను పెంపొందిస్తాయని ,ఆధ్యాత్మిక కార్యక్రమాలలో గ్రామంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆగారం ప్రకాష్, క్యామరాజు, బెస్త నారాయణ, కాంగ్రెస్ నాయకులు గంజాయి రమేష్, అంజనేయస్వామి మాలాధారణ గురుస్వాములు, కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో నాయకుల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - మదనాపురం

తిరుమల తిరుపతిలోని వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే రాములు, అజ్జకోలు గ్రామ మాజీ సర్పంచ్ వాకిట సత్యం ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చనలు చేయించి, మొక్కుబడులు చెల్లించుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మంద జగన్నాథంకు ఘన నివాళి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మంద జగన్నాథం మరణించిన సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, కౌన్సిలర్ నాగన్న యాదవ్, గులం ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : మంద జగన్నాథం అకాల మరణం బీఆర్ఎస్, బడుగు బలహీన వర్గాల కు తీరని లోటు అని బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి , వనం రాములు అన్నారు. సోమవారం పెబ్బేరు చౌరస్తా లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మందా జగన్నాథంకు నివాళులర్పించారు. మండల నాయకులు మాట్లాడుతూ మాజీ ఎంపీ మంద జగన్నాథం మరణం బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు రాష్ట్రంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం మందా జగన్నాథం ఎనలేని కృషి చేశారని తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా ఉండి ఎంతో అభివృద్ధి చేసారని మాజీ ఎంపీ డాక్టర్ మందా జగన్నాథం బడుగు బలహీన వర్గాలకు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన వల్ల ఎంతో మంది రాజకీయంగా కూడా ఎదిగారని గుర్తు చేశారు. ఆయన అకాల మరణం దురదృష్టకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షుడు వనం రాములు దిలీప్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి కౌన్సిలర్లు మేకల ఎల్లయ్య గోపి బాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విశ్వరూపం , పెద్దింటి వెంకటేష్ , రాజశేఖర్ , సాయినాథ్ , సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ , బాలస్వామి, సందీప్ , వెంకటయ్య , సురేష్ , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

• గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్యనాయక్



నవతెలంగాణ పానగల్

గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్యనాయక్ అన్నారు. మండలంలోని తెల్ల రాళ్లపల్లి తండా గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం, ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. గిరిజనులకు ప్రభుత్వం రాయితీపై అందించే రుణాలు ఇవ్వడం లేదన్నారు . ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి, ఇతర రంగాలకు దారి మళ్లించడం జరుగు తుందన్నారు. గిరిజనులకు ఉపాధి కల్పిం చడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో గిరిజన సాంస్కృతిని కలలను ప్రోత్సహించేందుకు గిరిజనులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు రామ , మాజీ సర్పంచ్ శాంతమ్మ , నాయకురాలు అనిత ,చిట్టెమ్మ, గిరిజన సంఘం నాయకులు సోమ్లా నాయక్ , ఆనంద్ కుమార్ , రంజిత్ కుమార్ , రవికుమార్ , బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిరూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరో వార్డు మెట్టుపల్లి లో ముగ్గుల పోటీలను కౌన్సిలర్ కంచె రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు రంగురంగుల ముగ్గులను వేసి అలంకరించారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణయాలుగా మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద వ్యవహరించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.2000, రెండవ బహుమతి సంధ్య రూ.1000లు ,మూడో బహుమతి కృష్ణవేణి రూ.500 ,నాలుగో బహుమతి స్వాతి 300 స్పెషల్ కన్సోలేషన్ బహుమతి పుష్పలత 500 గెలుచుకున్నారు. విజేతలకు సింగిరెడ్డి వాసంతి బహుమతులను ప్రదానం చేశారు .ఐక్యమత్యంతో కలిసిమెలిసి ముగ్గుల పోటీలు నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, కవిత నాయక్, శివ ,లక్ష్మణ్, నిర్వాహకులు సుగురు చెన్నయ్య, దూళ్ళ రాములు, రంగం వంశీ, రమేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎస్ఐ



నవతెలంగాణ - వీపనగండ్ల

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని ఎస్ఐ రాణి అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ, ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభోత్సవానికి ఎస్ఐ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని బొల్లారం గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను గ్రామ నివాసి ఎన్ఆర్ఐ మాసుపల్లి నారాయణ క్రీడలను ప్రారంభించారు. అంతకు ముందు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగరాజు , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, ఎస్సై రాణి మాట్లాడుతూ గ్రామీణ కేరళను ప్రోత్సహించేందుకు యువజన సంఘాలు కృషి చేయడం అభినంది నీయమన్నారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, ఆవాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద కాజా, ప్రజా సంఘాల నాయకులు ఎం వెంకటస్వామి ఖాజా హుస్సేన్ రవి ప్రసాద్, మహబూబ్ సాని వెంకటేష్, శ్రీనివాసులు మౌలాలి, గ్రామస్తులు బీ వెంకట స్వామి , కుమ్మరి వెంకటస్వామి, సురేష్ రెడ్డి , మహేష్ రెడ్డి , నాగన్న , ముంత బిచ్చన్న, డీవైఎఫ్ఐ నాయకులు కురుమయ్య , సురేష్ ,చరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్ , క్రాంతి, గ్రామ పెద్దలు, సుదర్శన్ రెడ్డి,వి కృష్ణయ్య, పాపయ్య కృష్ణయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు : అమరచింత మండలంలోని సింగంపేట గ్రామ సమీపంలో సోమవారం గ్రామస్థాయి క్రికెట్ పోటీలను అమర చింత ఎస్ఐ సురేష్ ప్రారం భించారు.కార్యక్రమంలో నిర్వాహకులు ఏ విజయ్ కుమార్, చిన్న అంజనేయులు, కే రాజకుమార్ ,వడ్డే శ్రీనివాసులు, కృష్ణకుమార్, సుదర్శన్, రవికుమార్, కే నారాయణ, అనిల్ గౌడ్, ప్రేమ్, గ్రామ క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ఆలయాల్లో ఘనంగా కళ్యాణోత్సవాలు

నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణంలోని భోగి సందర్భంగా సీతారామ మందిరంలో మాధవ స్వామి గుడిలో లో వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి కళ్యాణం వీక్షించారు భోజన ప్రసాదాలు స్వీకరించారు ముఖ్య ముందు మహిళలు ముగ్గులు వేసిన వారికి బహుమతులు కూడా అందజేశారు. పలు ఆలయాల నిర్వాహకులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు ఉదయాన్నే ఎక్సైజ్ పర్యటక శాఖ పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు పలు ఆలయాలను సందర్శించి ఘనంగా పూజలు నిర్వహించారు నియోజక వర్గంలోని ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉండాలని వారు తెలిపారు.

పేద విద్యార్థులకు అక్షర వెలుగులు నింపేది స్వేరోస్

- స్వేరోస్ రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్ స్వేరో



నవతెలంగాణ - తిమ్మాజిపేట

పేద విద్యార్థులకు అక్షర వెలుగులు నింపేది స్వేరోస్ నెట్వర్క్ అని స్వేరోస్ రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్ స్వేరో అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం జరిగిన ప్రతిజ్ఞ దివాస్ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లాను స్వేరోస్ బెస్ట్ జిల్లాగా రాష్ట్ర కమిటీ ప్రకటించారని అన్నారు. స్వేరోస్ నెట్వర్క్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో పూర్తి నిర్మాణం జరగాలని తెలిపారు అందులో భాగంగానే తిమ్మాజిపేట మండల స్వేరోస్ కమిటీ వేశామని తెలిపారు. మండల అధ్యక్షులుగా పోత్రేపల్లి శేఖర్ ప్రధాన కార్యదర్శి మీసాల విజయ్ కుమార్ ఉపాధ్యక్షులుగా చేగుంట చెన్నయ్య, జి శివశంకర్, పరుశరాములు, నాగరాజు, మీడియా ఇన్చార్జ్ పోత్రిపల్లి రాములు, కమిటీ మెంబర్లుగా ఎనుకున్నట్లు తెలిపారు.

బండలాగుడు పోటీల పోస్టర్ల ఆవిష్కరణ

- నేడు సంక్రాంతి రైతు సంబరాలు

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీల కన్వీనర్ చిదంబ రెడ్డి, గిడ్డ నాయుడు, కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేండ్ల సురేష్ యాదవ్,చామంతి రాజు, ఆదిరాజు, సొప్పరి తిరుపతయ్య, కొమ్మ కురుమయ్య యాదవ్, కేతావత్ నరసింహ నాయక్, కేతావత్ శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులందజేత..

నవతెలంగాణ- వెల్దండ

సంక్రాంతి పర్వదినం, గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ వద్ద మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు సోమవారం క్లబ్ అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, క్రీడా కార్యదర్శి అమర్నాథ్ యాదవ్ లు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలను వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి , ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ పరిశీలించారు. అనంతరం మొదటి బహుమతి ఎస్ సంజన , రెండవ బహుమతి పూజిత , మూడవ బహుమతి శివమణిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజేందర్ రెడ్డి, వజ్రాలింగం, అన్న రామస్వామి , నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

చెరువు నీటిలో పడి ఒక వ్యక్తి మృతి

నవతెలంగాణ -తెలకపల్లి

ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్నారం గ్రామానికి చెందిన మన్యం మహేష్ (40) అనే వ్యక్తి సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన దాసర్ల సుధాకర్ అనే వ్యక్తి వద్దకు కూలి పనికి వెళ్లి మధ్యాహ్నం దాదాపు 2 గంటల సమయంలో బహిర్భూమికి అని వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువు నీటిలో పడి ఊపిరాడక మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.మృతుని భార్య మన్యం తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

మంద జగన్నాథంకు నివాళ్లు



నవ తెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ మంద జగన్నాథం మరణించారు. దళిత బహుజన నాయకులు మంగి విజయ్ . అదేవిధంగా జిల్లా నాయకులు కరియళ్ల దశరథ పిలుపుమేరకు లక్ష డప్పులు వేయిగొంతుల కమిటీలి. బిజినపల్లిమండల అధ్యక్షులు లిచిన్న పాగా శివయ్య ఆధ్వర్యంలో. నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కవి గాయకులు డప్పు లక్ష్మణ్. మాట్లాడుతూ మాజీ ఎంపీ మంద జగన్నాథం పదవిలో ఉన్నంత కాలం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని తెలంగాణ బిల్లు పాస్ అవడం కోసం పార్లమెంటులో తన గలాన్ని వినిపించిన వ్యక్తి అని పేర్కొన్నారు. బిజినపల్లి మాజీ సర్పంచ్ తిరుపతయ్య దళిత నాయకులు మంగి విల్సన్ కాంగ్రెస్ నాయకులు పర్వతాలు వెలుగొండ రామ్ లక్ష్మణ్, లింగసానిపల్లి లక్ష్మయ్య, ఖానాపూర్ ఉషన్న డప్పు విజయ్ కాంత్ డప్పు శ్రావణ్ కుమార్, ఆర్ శ్రీశైలం లేట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో మాజీ ఎంపీ మంద జగన్నాథం అకాల మరణనికి చింతిస్తూ సోమవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర అయన చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాలుగు సార్లు ఎంపీగా గెలిచి నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. ప్రతి పక్షం ప్రజాక్షేత్రం పోరాడటంలో ఆయనకు మించిన యోధుడు లేడని దళిత బహు జనులకు వారు లేని లోటు తీరని లోటు అని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ ఎస్సి ఎస్టీ నాయకులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భోగి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలి

- కొల్లాపూర్ పట్టణంలోని దేవాలయాల్లో మంత్రి జూపల్లి పూజ

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్



ఈ భోగి పండుగ సకల భోగ భాగ్యాలను,సుఖ సంతోషాలను అందించాలంటూ కొల్లాపూర్ పట్టణంలోని మాధవ స్వామి దేవాలయం,రామ మందిరం బండాయ గుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానాలలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజప్రతినిధులు,నాయకులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి తోరణాలతో,ముత్యాల ముగ్గులతో కళకళలాడే వాకిళ్ళతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు
- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి: సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు
- తెలంగాణ గిరిజన సంఘం సంక్రాంతి ఆధ్వర్యంలో క్రీడలు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

.ప్రభుత్వాలు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు సోమవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశిటీకాల గ్రామంలో ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ రెండవ రోజు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నైపుణ్యం ఉన్నటువంటి క్రీడాకారులు ఉన్న ప్రోత్సాహాలు లేక ఉన్నత స్థానాలకు వెళ్లడం లేదని ఆయన అన్నారు. ఒలంపిక్స్ మెడల్స్ సాధించడంలో భారతదేశం వెనుకబడి ఉందని ఆయన అన్నారు. ఇలాంటి క్రీడాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిస్తే ఒలంపిక్స్ లో పథకాలు సాధించడంలో ముందు వరసన ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు యువతను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయి తప్ప వారిని సరైన మార్గంలో నడిపించేందుకు ప్రయత్నం చేయడం లేదని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు అచ్యుతారెడ్డి కృష్ణారెడ్డి ,అమరేందర్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,పుల్లారెడ్డి, వెంకటయ్య ,యాదగిరి చారి, బీరయ్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్, మధు, సిఐటి యు జిల్లా కోశాధికారి అశోక్ ,డివైఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు రాము, చందు, రమేష్

పెంట్లవెల్లి : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మహిళా సంఘం మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమ్మమ్మ గుడి దగ్గర, ఐద్వా మహిళా సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలునిర్వహించామన్నారు.క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు.ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి పవిత్ర, రెండవ బహుమతి శిరీష, మూడవ బహుమతి రాజశ్రీ లు గెలుపొందారు. ఈ





కార్యక్రమంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు గుండమ్మ, సిఐటియు జిల్లా నాయకురాలు శివలీల, గోవిందమ్మ లక్ష్మి, మానవాళి, అమృత, అఖిల, స్వరూప, అబ్దుల్లా, శివ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్:కొల్లాపూర్ మండలం,ముక్కిడి గుండం గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాల సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున వాలీబాల్ గ్రామస్థాయి టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ అశోక్ ఆటల పోటీలకు సహకరించిన గ్రామ గిరిజన నాయకుడు డి వెంకట్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో క్రీడాకారుల నైపుణ్యతను వెలికితీయడానికి గ్రామంలో క్రీడాకారులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎవరు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా మనసు విభేదాలు లేకుండా యువత తమ నైపుణ్యతను ప్రదర్శించుకోవాలని గ్రామస్థాయి నుంచి క్రీడా రంగాన్ని ప్రదర్శిస్తూ జిల్లా స్థాయి వరకు రాష్ట్రస్థాయి వరకు ఎదగాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు దశరథం, శారద లోకేష్, వెంకటస్వామి, గ్రామ నాయకులు లోక్య నాయక్, ముచ్చర్ల రామచందర్, పి. బాలు, నల్లవెల్లి క్రాంతి, రోడ్డ మల్లయ్య హరియ బొజ్జ, క్రీడాకారులు గిరిజనులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ పుత్రికకు ఆర్థిక భరోసా

నవ తెలంగాణ బిజినేపల్లి

నిరుపేద గిరిజన బిడ్డకు 40,000 ఆర్థిక సాయం అందజేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,.మాజీ సర్పంచ్ అవంతి ని అభినందించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని సాయినపల్లి తాండాకు చెందిన పూజ చదువుల్లో ఘనపాటి ఏ పోటీ పరీక్షలో అయినా తానే మొదటి స్థానంలో మెరుస్తుంది. అలాంటి సరస్వతి పుత్రిక మెగావత్ పూజకు ఆర్థిక కష్టాలు వెక్కిరించాయి. అయినా చదువులు నిర్లక్ష్యం చేయకుండా పట్టుదలతో చదివి ఏకంగా ఎంబిబిఎస్ సీటు సాధించి హౌరా అనిపించింది. నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం శాయిన్ పల్లి తండాకు చెందిన రాము నాయక్ దేవులి కూతురు పూజ కు ఎంబిబిఎస్ సీటు వచ్చిన ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో ఏం చేయాలో తెలియని దుస్థితిలో సహాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో శాయిన్ పల్లి మాజీ సర్పంచ్ మస్కూరి అవంతి శంకరు తామున్నామని ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఎంబీబీఎస్ పూర్తయ్యే వరకు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.



అంతటితో ఆగకుండా స్థానిక ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా డాక్టర్ సీటు సాధించిన మెగావత్ పూజను అభినందించారు.

సోమశిల లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణం

నవతెలంగాణ కొల్లాపూర్

భోగి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని సోమశిల గ్రామంలో సోమవారం శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా శివాలయం వెంకటేశ్వర టెంపుల్ చైర్మన్ గోవింద్ రెడ్డి వనిజ దంపతులు కళ్యాణం నిర్వహించారు కళ్యాణం వీక్షించేందుకు పెద్ద ఎత్తున గ్రామ మహిళలు పాల్గొన్నారు చైర్మన్ అన్నదాన కార్యక్రమం చేపట్టారు భోజన ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మన్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూసూర్యుడు దక్షిణాయన కాలంలో భూమికి దూరంగా ఉండడంతో ఉష్ణోగ్రత తగ్గుతుంది. చలి తీవ్రంగా పెరుగుతుంది. అందుకని చల్లని వాతావరణాన్ని తట్టుకోవడానికి ఈ బాధల నుంచి తప్పించుకోవడానికి దక్షణాయనంలో పడిన కష్టాలు బాధల్ని తట్టుకున్నందుకు వస్తున్న ఉత్తరాయన కాలంలో సుఖసంతోషాలు కలగాలని ఈ భోగి మంటలను వేయడం జరుగుతుంది.అలాగే పురాణాల ప్రకారం రంగనాథ స్వామి లో గోదాదేవి లీనమై భోగాన్ని పొందాలని అందుకు సంకేతంగా భోగి పండుగ ఆచరణలోకి వచ్చినట్లు పలువురు చెప్తుంటారని ఇంద్రుడి పొగరుని అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన నాడు కూడా భోగి రోజు అని అంటూ ఉంటారు. రైతులకు శుభం కలగాలని దేవాలయాల్లో ప్రత్యేక కల్యాణాలు జరుపుతారని తెలిపారు భాగంగానే సోమశిల లో కళ్యాణం నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కేతుర్ వెంకటస్వామి మద్దిలేటి రామ్మోహన్ జంబులయ్య రామకృష్ణ బాల్ రడ్డి వెంకట రాములు అంజనేయులు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ- పెంటవెల్లి

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మండల కేవీపీఎస్ ఎస్ఎఫ్ఐ,నాయకులు తరుణ్, హనుమంతు లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ,ముగ్గులు క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించామని క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహద పడుతాయన్నారని వారు తెలిపారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే



అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వాలు యువతను ప్రోత్సహించే విధంగా క్రీడలకు పెద్దపీట వేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కళ్యాణం

- వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే దంపతులు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

వేద పండితుల మంత్రోచ్చారణ భక్తుల హరినామ స్మరణ..వేలాది భక్తుల మధ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మండలంలోని అప్పాజీపల్లి గ్రామ సమీపంలో నరసన్న గుట్టపై సోమవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు చేసేందుకు ఆలయం ఆలయ కమిటీ సభ్యులతో భూమి పూజ చేశారు. ఆలయ ఆవరణంలో వందలాది జంటల సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. అంతకు ముందు మేళ తాళాల మధ్య పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే దంపతులు సమర్పించారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మండల నాయకులుపాల్గొన్నారు.

కేపీఎల్ టోర్నీమెంట్ ప్రారంభం

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేపీఎల్ 2 క్రికెట్ పోటీలను సోమవారం గ్రామ నాయకులు జూలూరి బాలస్వామి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుంది అన్నారు. పండగల సమయంలో పోటీలు నిర్వహించడం వల్ల యువకులంతా కలిసి ఆటలలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. క్రీడలు ఎంతో హల్లాదన్ని ఆనందాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల అధ్యక్షులు కురిమిద్దే యాదగిరి, సింగల్ విండో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి , జంగయ్య యాదవ్ రాజు చారి, మాజి సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, పరమేష్, చందు నాయక్, బలరాం యాదవ్ ,రవి యాదవ్, రమేష్ ముదిరాజ్, లాలూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ- తెలకపల్లి

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది .స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నడిగడ్డ గ్రామ శివారులో గల దుందుభి వాగు నుండి సోమవారం ఎలాంటి ప్రభుత్వాలు మతులు లేకుండా దొంగతనంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ టీఎస్ 31 టీ ఏ 1242, ట్రాలీ నెంబర్ టీఎస్ 31 టీ 1243 రెండో ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 31 టి ఏ 7813,ట్రాలీ నెంబర్ టీఎస్ 31 టి ఏ 7814 గల రెండు ట్రాక్టర్ లను అందాజ సోమవారం మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద పట్టుకొని వాటిపై మరియు ట్రాక్టర్ డ్రైవర్లు గౌరారం గ్రామానికి చెందిన రేకులశివ, రఘుపతి పేట గ్రామానికి చెందిన మొక్తాల. శివ, ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

ఆర్మీ డే వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలో ఈనెల 15 వ తేదీన వెల్దండ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్మీ డే వేడుకలకు రావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని మాజీ సైనికులు సోమవారం వెల్దండలో ఆహ్వానించారు. ఆర్మీ డే వేడుకలలో మాజీ సైనికులను, సైనికులను, సైనికుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే హాజరయ్యే విధంగా సమయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మట్ట చంద్రశేఖర్ గౌడ్, మట్ట వెంకటయ్య గౌడ్, , భరత్ , రామకృష్ణ, మల్లేష్ గౌడ్, పురుషోత్తంచారి, శ్రీను తదితరులు ఉన్నారు.


చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ - తెలకపల్లి

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన సింగరాజు శేఖర్ (39) అను వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా జులాయిగా తిరుగుతుండగా ఇటీవల అతని భార్య మంగమ్మ, మృతుని తండ్రి రాములు మందలించగా అది మనసులో పెట్టుకున్న సింగరాజు శేఖర్ ఈనెల 8న పురుగుల మందు త్రాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య సింగరాజు మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ల మరమ్మత్తు పనుల పరిశీలన

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని చౌటబెట్ల, తాళ్ళ నర్సింహా పురం,బోయలపల్లి, (నర్సింగాయపల్లి) గ్రామాలకు సంబంధించిన మిషన్ భగీరథ పైప్ లైన్ లు హైవే పనులు జరుగుతున్నడంతో ప్రమాదవశాత్తు పగిలిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ తక్షణమే అక్కడికి చేరుకొని పగిలిపోయిన పైపులను పర్యవేక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి ప్రజలకు త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

క్రీడలతో మానసికోల్లాసం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్





నవతెలంగాణ - నారాయణపేట

క్రీడలతో మానసికోల్లాసం అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, తెలంగాణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దస్తప్పలు అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో సంక్రాంతి క్రీడలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, తెలంగాణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దస్తప్పలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కబడ్డీ, ఖోఖో వాలీబాల్, పరుగు పందెం తదితర ఆటలు క్రీడాకా రుల కు మానసికోల్లాసాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయని అన్నారు .ఎస్ఎఫ్ఐ, డీవై ఎఫ్ఐ సంఘాల క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రతి సంవత్సరం సం క్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడలు ఎంతో విజయ వంతంగా కొనసాగుతున్నాయని, నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. డీవైఎఫ్ఐ నాయకులు ఎం.భీమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు భాను మాట్లా డుతూ కబడ్డీ 11 టీములు వాలీబాల్ 20 టీంలు వచ్చాయని, కబడ్డీ , వాలీ బాల్, ఖోఖో , పరుగు పందెం, తాడాట , ముగ్గుల పోటీలు తది తర పోటీలలో 500 మంది క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు శీలం మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సాయిబాబా, ఎస్ఎఫ్ఐ ఓయూ నాయకులు మల్లేష్ , ప్రజానాట్యమండలి నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - మరికల్

మండలంలోని తీలేరు గ్రామంలో మాదాసి కురువ సంఘం ఆవరణలో జై మాదాసి కురువ, జై మాదాసి కురువ నినాదాలు చేస్తూ మాదాసి కురువ జిల్లా నాయకులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ కురువ కులం కులమే కాదు, మాదాసి మాదారి కురువ ఎస్సీ సామాజిక వర్గం లో భాగమని అన్నారు. కురువ కులం బీసీలో లేదు, మాదాసి కురువ కుల గణన బుక్ లైట్ లో సీరియల్ నెంబర్ 30లో ఎస్సీ లో ఉందని అన్నారు. మాదాసి కురువ కుల సర్టిఫికెట్లు జారీచేయాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయం నుంచి కాకుండా తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాదాసి కురువ, రాష్ట్ర నాయకులు మాదాసి కురువ రాష్ట్ర నాయకులు బండారి మల్లేష్, గౌడు కర్రే మల్లప్ప , సంఘం అధ్యక్షులు మోహనప్ప, తంగేడి పల్లి వెంకటన్న, మాలే శీను, గుండాల చిన్న సాయ న్న, జోన్ కురుమప్ప, పూజారి కృష్ణయ్య ,జోగు సిద్ధప్ప, కృష్ణాపురం వెంకటప్ప, కొత్త గుడిగండ్ల శివకోటి, బంగి రామచంద్ర, జోగు మల్లప్ప ,మాదాసి కురువ కులస్తులు పాల్గొన్నారు.

మోడీ నిరంకుశ విధానాలు నశించాలి

- సీపీఐ(ఎఎల్) మాస్‌లైన్ డివిజన్ నాయకులు వెంకట్‌రెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

రైతంగంపై మోడీ నిరంకుశ విధానాలు నశించాలని ఏఐయూకేఎస్ నాయకులు అన్నారు. సోమవారం మండలం బిజ్వార్ గ్రామంలో భగత్ సింగ్ చౌరస్తాలో నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును ఉప సంహరించుకోవాలని ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో ముసాయిదా బిల్లు పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐయుకే ఎస్ గ్రామ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తూ కార్పొరేటర్లకు లాభం చేకూర్చే విధంగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. నూతన మార్కెట్ ముసయిదా బిల్లును రద్దు చేయాలని పత్రాలను దహనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్, రైతు సంఘం నాయకులు గోవిందు, తిరుపతి, లక్ష్మణ్, ఎల్లప్ప తదితరలు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



నవ తెలంగాణ - ఊట్కూర్

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గోషాల హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గోశాల హనుమాన్ ఆలయం ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు . ఈ పోటీలో ప్రథమ బహుమతి అర్చన , ద్వితీయ బహుమతి శివాని , తృతీయ హారిక కలాల్‌కు విజేతగా ఎంపిక చేసి గోశాల హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి , మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, కే.నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రయాణికులు ఒక చోట నుంచి మరోచోటికి ప్రయాణం చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బస్టాండ్లలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని సోమవారం ప్రయాణికుల, అనుమానిత వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు బ్యాగులు, విలువైన బంగారు వస్తువులు, సెల్ ఫోన్లు జాగ్రత్తగా చూసు కోవాలని, ప్రయాణం చేటప్పుడు కొత్త వ్యక్తులు మాటలు కలిపి ఏమర్చి దొంగతనాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైన తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని నారాయణపేట పోలీసులు ప్రయాణికులకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర సమయంలో డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

'లక్ష్మీపల్లి'లో సమస్యల తిష్ట

- డ్రైనేజీలు కరువు
- రోడ్డుపైనే మురుగునీరు
- ఏళ్ల తరబడి పరిష్కారం కానీ సమస్యలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు, విద్యార్థులు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలో పలు సమస్యలు దర్శనమిస్తున్నాయి. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పాలకులు, అధికారులు ఎప్పుడూ చెబుతున్నా.. అందుకు భిన్నంగా గ్రామాల పరిస్థితి నెల కొంది. గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీరోడ్లు నిర్మించకపోవడంతో గ్రామ అంతర్గతరోడ్లు అస్తవ్యస్తంగా మారాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏండ్ల తరబడి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. మండ లంలోని నూతన గ్రామ పంచాయతీ లక్ష్మీపల్లి. మండల కేంద్రానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో లక్ష్మీపల్లి గ్రామం. గ్రామంలో ఆరు వార్డులలో 100 కుటుంబాలు ఉన్నాయి. వాటిలో దాదాపు 500 మంది దాకా జనాభా ఉన్నారు. గ్రామంలో ఒకటో వార్డులో సీసీ రోడ్డు , రెండో వార్డులో డ్రైనేజీలు, సీసీరోడ్లు కరువ య్యాయి. మూడు నాలుగు వార్డులో సీసీ రోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామంలో ఒక ప్రదేశంలో మాత్రమే సీసీ రోడ్డు ఉందని, మిగతా ప్రదేశాలలో సీసీరోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో ఎటు చూసిన మట్టిరోడ్లే దర్శన మిస్తు న్నాయి. సీసీరోడ్లు లేక ఏళ్ల తరబడి ఇబ్బం దులు ఎదుర్కొ ంటున్నా మని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క గ్రామంలో డ్రైనేజీలు లేకపోవడంతో మురుగునీరంతా రోడ్డుపై పారుతోంది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని మరోపక్క దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దోమలు ఎక్కువై రోగాలు వ్యాపించే అవకాశం లేకపోలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గతంలో నిర్మించిన డ్రైనేజీలు సరిగ్గా లేకపోవడంతో మురుగునీరు చేరినప్పటికీ వాటిని శుభ్రం





చేసే వారు కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామంలో సరిగ్గా డ్రైనే జీలు, సీసీరోడ్లు లేని విషయం సంబంధిత అధికారులు, పాలకులకు తెలిసిన ప్పటకీ సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ వహించకపోవడంతో సమస్యలు గానే మిగిలిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు , సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చౌకధర దుకాణం ఏర్పాటు చేయాలి..

గ్రామంలో చౌకధర దుకాణం లేకపోవడంతో ప్రతి నెల ప్రజలకు చౌకధర దుకాణం నుంచి ప్రభుత్వం ద్వారా లభించే బియ్యాన్ని తీసుకోవాలన్న ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. స్థానికంగా చౌకధర దుకాణం లేకపోవడంతో దాదాపు రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న నిడుగుర్తి గ్రామానికి వెళ్లి బియ్యం తీసుకుని వచ్చే పరిస్థితి నెలకొంది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని పేర్కొంటున్నారు. అధికారులు, ప్రజల ఇబ్బందులను గుర్తించి స్థానికంగా చౌకధర దుకాణం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రతినిత్యం రాకపోకలకు ఇబ్బందులు ..

లక్ష్మీ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు వివిధపనులు , విద్యార్థులు చదువుల నిమిత్తం మండల కేంద్రానికి రాకపోకలను కొనసా గించాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాల కోసం గంటల తరబడి నిరీక్షించి ప్రయాణించే పరిస్థితి దాపురించింది. నారాయణపేట నుంచి నిడుగుర్తి , లక్ష్మీపల్లి ఊట్కూర్‌కు వెళ్లడానికి, అలాగే ఉ ట్కూర్ నుంచి లక్ష్మీపల్లి, నిడుగుర్తి నుంచి నారాయ ణ పేటకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు, ప్రయాణికులు, విద్యార్థులు కోరుతున్నారు.

మందుబాబులకు అడ్డగా.. మాచర్ల పాఠశాల

- పాఠశాల డోర్లు ధ్వంసం
- బీరుసీసాలు, వాటిల్లు దర్శనం

నవతెలంగాణ - గట్టు

రోజురోజుకు పాఠశాలలు తాగుబోతులకు అడ్డంగా మారిపోతున్న సంఘటన గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామ పాఠశాలలో చోటు చేసుకుంది. ప్రతిరోజు రాత్రి ఎనిమిది దాటితే చాలు పాఠశాలలు మందుబాబులకు అడ్డగా మారు తున్నాయి. మాచర్ల గ్రామంలోని విశాల ప్రదేశంలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు గ్రామ పంచా యతీ కార్యాలయం ఈ ఆవరణంలోనే ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో దాదాపు 800 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రంతో పాటు 10వ తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు. దసరా, క్రిస్మస్ సెల వులు, ఆది వారం, వేసవికాలం, సంక్రాంతి సెలు వులతో పాటు ప్రతిరోజు రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు ఇక్కడ మద్యం సేవిస్తున్నట్లు తెలుస్తోంది. ఉదయం వచ్చే సరికి బీరు సీసాలు , వాటర్ సీసాలు, చిప్స్ ప్యాకెట్లు , సిగరెట్లు , అగ్గిపెట్టెలు తదితర వస్తువులు పాఠశాల గ్రౌండ్‌లో దర్శనమిస్తున్నాయి. పాఠశాలలో ఇలా ప్రతిరోజు బీరు సీసాలు క్వార్టర్ సీసాలు చిప్స్ ప్యాకెట్లు సిగరెట్ డబ్బాలు అగ్గి పెట్టె డబ్బాలు చూడవలసిన పరిస్థితి దాపురించిందని విద్యార్థులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు ఒక భార్ అండ్ రెస్టారెంట్‌గా తయారయ్యే పరిస్థితి నెల కొంది. సంబంధిత అధికారులు పాఠశాలను పరిశీ లించి తగు చర్యలుతీసుకోవాలని గ్రామస్తులు కోరు తు న్నారు. ఇలాగే వదిలిపెడితే పాఠశాలలు కూడా దాబాలుగామారే ప్రమాదం లేకపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. మాచర్ల పాఠశాలలో సక్రమంగా గేట్లు లేకపోవడంతో మందుబాబులకు అడ్డంగా మారుతోంది. ఇటీవల క్రిస్మస్ పండగ సెలవులు రావడంతో పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు బాత్రూంలో డోర్లు విరగొట్టి వన్ హెచ్ పీ మోటార్, పంచాయతీ కార్యాలయంలోని కంప్యూటర్ గుర్తుతె లియని వ్యక్తులు అపహరించిన ఘటన చోటు చేసు కుంది. ఇప్పటివరకు వారి జాడ తెలియలేదని పలు వురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పోలీ సులు రాత్రి సమయంలో పెట్రోల్‌కి వచ్చినప్పుడు పాఠశాలల వైపు వెళ్లి పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.







జాతీయ వ్యవసాయ మార్కెట్ .. ముసాయిదా బిల్లుల దహనం





నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతన జాతీయ మార్కెట్ వ్యవసాయ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని ముసాయిదా బిల్లు ప్రతులను సోమవారము అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. బి.రాము, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామా రెడ్డి, మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ 2014 - 2018 రెండు విడతలుగా కేంద్రంలో అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి బలోపేతం చేయుటకై రైతులు వ్యవసాయ పంటలకు పెట్టిన పెట్టుబడిపై అదనంగా 50 శాతం కలిపి ధర నిర్ణయించి 2022 నాటికి దేశ రైతన్న ఆనాటి ఆదాయాన్ని రెండింతలు చేస్తామని ప్రకటించారు. అనతి కాలంలోనే రైతు వ్యతిరేక కార్పొరేట్ వ్యవసాయ చట్టాలు తీసుకురావడం జరిగిందని, చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాలు ఒక వేదికను ఏర్పాటు చేసుకొని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ఏర్పాటు చేసుకొని ఢిల్లీ నలుమూలలలో 13 నెలల పాటు పెద్ద ఎత్తున రైతు ఉద్యమం చేశారని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను మార్పులు చేసి మళ్లీ ప్రవేశపెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. నూతన ముసాయిదా బిల్లును ఉప సంహరించు కోవా లని బిల్లు ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి, కార్య దర్శి ప్రశాంత్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, ఏఐయుకేఎస్ మండల అధ్యక్షులు నారాయణ, హాజీ మలాంగ్, ప్రజా సంఘాల నాయకులు దామోదర్, బాలరాజ్, సదానందం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ రాష్ట్ర రెండో మహాసభను జయప్రదంచేయండి

- టీయూసీఐ జిల్లాఅధ్యక్షులు ఎస్. కిరణ్

నవతెలంగాణ - మక్తల్

ఈ నెల 19 ఆదివారం మహబూబాబాద్‌లో జరిగే పేరాల కట్టయ్య భవన్‌లో మున్సిపల్ రెండో మహాసభకు మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ ప్రగతి శీలా మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టీయూసీఐ ఆధ్వర్యంలో మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్షులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్ 129 మున్సి పాలిటీలలో దాదాపు 60 వేల మంది కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, కార్మికులు ఉన్నారని, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడ కుండా కాపాడే వారు మున్సిపల్ కార్మికులని అన్నారు. ఇలా ప్రజల కోసం పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం గత పాలక వర్గాల తప్పిదమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వవలసి ఉండగా కేవలం రూ.15, 600 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నదని అన్నారు. మేడే కానుక కేవలం శానిటేషన్ కార్మికులకే ఇవ్వటం ఇంజనీర్ విభాగం వాటర్ సప్లై కార్మికులకు మేడే కానుక ఇవ్వకపోవడం కరోనా కష్టకాలంలో కూడా పారితోషకం రూ.5,000 వేలు, వాటర్ సప్లై కార్మికు లకు ఇవ్వకుండా వివక్ష చూపిందన్నారు. కాంగ్రెస్ పభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వాటర్ సప్లై కార్మికులందరికీ కూడా మేడే కానుక ప్రకటిం చిన వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19 ఆదివారం మహ బూబాబాద్‌లో జరిగే మున్సిపల్ రెండో మహాసభ పేరాల కట్టయ్య భవన్‌లో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొలిమి రాములు , జీ. రాజు, దోగి అశోక్ ,జీ. కృష్ణయ్య, బండారు రవి, నరేందర్, ఆకాష్, బండారు బాలు, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.



మందజగన్నాథంకు ఘన నివాళి



ఇటిక్యాల - నవతెలంగాణ

జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలకేంద్రంలోని కూడలిలో కాంగ్రెస్ నాయకులు సోమవారం డాక్టర్ మంద జగన్నాథం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందేబోయిన్ వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు పార్ల మెంటు సభ్యుడిగా, ఢిల్లీ అధికార ప్రతినిధిగా , అల్లంపూర్ నియోజకవర్గ ముద్దు బిడ్డగా ఎన్నో సేవలు చేసి అల్లంపూర్ నియోజకవర్గాన్ని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన మంద జగన్నాథం మన మధ్య లేకపోవడం చాలా బాధా కరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోగుల రవి ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ , అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు , పోలీస్ రాగన్న , పెద్ద లక్ష్మన్న , రాజ్ కుమార్ , మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటన్న , గార్లపాడు అల్ల బకస్ , నాగరాజు , చాగాపురం అల్లభాకాశ్ , యువరాజు , నరసింహ , నారాయణ , రామ్ రెడ్డి , మునుస్వామి , సుందర్ , నరసింహ , లోకరెడ్డి, రాజు , శ్రీను , కృష్ణ సాగర్ కాంగ్రెస్ నాయ కులు కార్య కర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.